Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, సెప్టెంబరు 15, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రపంచంలో బిజెపియే అతిపెద్ద రాజకీయ పార్టీ: నడ్డా



విశాఖపట్నం: ప్రపంచంలో కాషాయ పార్టీ(బిజెపి)యే అతిపెద్ద రాజకీయ పార్టీ అని, ఇందులో 14 కోట్ల మంది సభ్యులున్నారని, వారిలో రెండు కోట్ల మంది క్రియాశీలకంగా ఉన్నారని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి.నడ్డా ఆదివారం తెలిపారు. బిజెపికి లోక్‌సభలో 240 మంది సభ్యులు, దేశవ్యాప్తంగా 1500 మంది ఎంఎల్‌ఎలు, 170కిపైగా ఎంఎల్‌సిలు ఉన్నారని ఆయన అన్నారు . ఇక్కడ పార్టీ ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్‌డిఎ పాలన బాధ్యతాయుతంగా పనిచేస్తోందన్నారు. ప్రధాని మోడీ గత 11 ఏళ్లుగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు.



# జూబ్లీహిల్స్.. మనదే!

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం రేవంత్
- ఈ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు చాలా అవసరం
- ఇప్పటివరకు బాగా పని చేశారు.. ఇకనుంచి ప్రతీరోజూ కీలకమే
- అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది
- గెలిపించాల్సిన బాధ్యత పార్టీ నేతలదే
- ముఖ్యనేతలతో సీఎం సమీక్ష

హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు చాలా అవసరమని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టినా గెలిపించాల్సిన గురుతర బాధ్యత ఇన్‌చార్జిలపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఉప ఎన్నిక కోసం పార్టీ నాయకత్వం ఇప్పటివరకు చాలా బాగా పని చేసిందని, ఇకపై ప్రతీరోజూ కీలకమని, ఈ ఉప ఎన్నికకు సంబంధించిన అన్ని వ్యవహారాలను తానే స్వయంగా పర్యవేక్షిస్తానని ఆయన వెల్లడించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆదివారం సాయంత్రం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ

# హైదరాబాద్‌లో కుండపోత



హైదరాబాద్: హైదరాబాద్ వ్యాప్తంగా పలు ప్రాంతాల లో వర్షం దంచికొట్టింది. ఆదివారం సాయంత్రం నుంచి భారీ వ ర్షం కురిసింది. గంట వ్యవధిలోనే దాదాపు 12 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాలలో లోతట్టు ప్రాం తాలు, రహదారులు జలమయమయ్యాయి. హై టెక్ సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏ ర్పడింది. గచ్చిబౌలి పరిధి వట్టినాగులపల్లిలో తీవ్ర విషాదకర ఘటన చో టు చేసుకుంది. భారీ వర్షానికి వ ట్టినాగులపల్లిలో ఓ ఇంటి గోడ కూలిం ది. ఇద్ద రు మృతిచెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో పు రాతన ఇళ్లలో ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హె చ్చరికలు జారీ చేశారు. భారీ వర్షం ధాటికి హబీబ్‌నగర్‌లోని అఫ్జల్ సాగర్‌లోని మంగారు బస్తీలో ఇద్దరు గల్లంతయ్యారు. నాలాలో మామా, అల్లు డు కొట్టుకుపోయారు. నాలాను దాటే క్రమంలో అదుపు తప్పి నాలాలో పడిపోయినట్లు నిర్ధారించారు. వీరిద్దరి ఆచూకీ కోసం పోలీసుల గాలిం పు చర్యలు చేపట్టారు. మరోవైపు ముషీరాబాద్‌లో ఓ యువకుడు నాలాలో కొట్టుకుపోయాడు. మియాపూర్, కూకట్‌పల్లి, షేక్‌పేట, రాయదుర్గం, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్, ఖైరతాబాద్, అమీర్‌పేట, హి మాయత్‌నగర్, రామ్‌నగర్, ముషీరాబాద్, ఎల్బీనగర్, తార్నాక, కాచిగూడ, అల్వాల్, మల్కాజ్‌గిరి, కుషాయిగూడ, కాప్రా, ఉప్పల్, టోలీచౌకి, శేరిలింగంపల్లి, కీసర తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి. వర్షం నీటితో వాహ న చోదకుల రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. బంజారాహిల్స్‌లో జలమయమైన రహదారులను అధికారులతో కలిసి జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి పరిశీలించారు. మియాపూర్, మదీనాగూడ మార్గంలో జాతీయ రహదారిపై వరదనీరు చేరింది. సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాల్లో అకస్మాత్తుగా కుండపోత వర్షం కురిసింది.

# భారతీయుడి హత్య.. నిందితుడిని వదిలిపెట్టం

- అమెరికాలోని టెక్సాస్‌లో భారత జాతీయుడి దారుణ హత్య
- ఘటనపై తీవ్రంగా స్పందించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- బైడెన్ ప్రభుత్వ వైఫల్యమే కారణమంటూ తీవ్ర విమర్శలు
- నిందితుడికి తీవ్రమైన నేర చరిత్ర ఉన్నట్టు వెల్లడి



# గుంటూరు జలమయం

- రెండు గంటల్లో 13%-%15 సెంటీమీటర్ల వర్షం..
- చెరువులను తలపించిన ప్రధాన రహదారులు
- పలు కాలనీల్లో స్తంభించిన జన జీవనం.. రాష్ట్రంలో కొనసాగుతున్న భారీ వర్షాలు
- సాగర్ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల..ఉధృతంగా ప్రవహిస్తోన్న గోదావరి

గుంటూరు, : వరుసగా రెండో రోజూ(ఆదివారం) గుంటూరులో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3.30 నుంచి సుమారు గంటన్నరపాటు కుండపోతగా వాన కురవడంతో నగరమంతా నీట మునిగింది. శనివారం కురిసిన భారీ వర్షానికే చాలా ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. ఆదివారం కూడా కుండపోతగా వర్షం కురవడంతో జనజీవనంపై మరింత ప్రభావం



# నేను శివ భక్తుడిని.. నన్ను ఎవరు ఎంతగా తిట్టినా భరిస్తా

- కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం
- చొరబాటుదారులను, దేశ వ్యతిరేక శక్తులను కాపాడుతోంది
- 'సిందూర్' సమయంలో ఆ పార్టీ నిజస్వరూపం తెలిసిపోయింది
- కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు రాజకీయాలే ముఖ్యం



# బంద్‌పై ప్రతిష్టంభన!

- ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో అర్ధరాత్రి వరకు ప్రభుత్వం చర్చలు
- ఫీజు బకాయిలు చెల్లించకపోతే సోమవారం నుంచి కాలేజీలు బంద్ చేస్తామన్న యాజమాన్యాలు
- బకాయిలు ఏకకాలంలో చెల్లించలేమని, విడతల వారీగా చెల్లిస్తామన్న ప్రభుత్వం
- సమ్మె విరమించమని కోరాం.. వారు సానుకూలంగా స్పందించారన్న భట్టి
- చర్చలు ఫలవంతం కాలేదన్న యాజమాన్యాలు నేడు మధ్యాహ్నం 3 గంటలకు మళ్లీ చర్చలు



# టీమిండియా సూపర్ విక్టరీ

- ఆసియా కప్ 2025లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం
- తొలుత పాకిస్థాన్ స్కోరు 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులు
- అద్భుతంగా రాణించిన భారత స్పిన్నర్లు కుల్దీప్, అక్షర్
- 25 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించిన భారత్
- కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్

వాయిస్ టుడే

సోమవారం,
సెప్టెంబరు 15, 2025

# బీజేపీలో జోష్

విశాఖపట్నం: భారతీయ జనతా పార్టీ నగరంలోని రైల్వే మైదానంలో ఆదివారం నిర్వహించిన 'సారథ్యం యాత్ర' ముగింపు సభ విజయవంతమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 50 రోజులపాటు యాత్ర నిర్వహించారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు వివిధ వర్గాలతో మమేకమయ్యారు. ఈ యాత్ర ఆదివారం ముగిసింది. ఈ నేపథ్యంలో రైల్వే మైదానంలో బహిరంగసభను నిర్వహించారు. సభకు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా హాజరై శ్రేణులనుద్దేశించి మాట్లాడారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కోసం తెచ్చిన పరిశ్రమలు, ప్రాజెక్టుల గురించి వెల్లడించారు. రాష్ట్రాభివృద్ధికి ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నదని, ఇందుకు అవసరమైన నిధులను ఇస్తోందన్నారు. భవిష్యత్తులో మరింత చేయూత అందిస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోయేందుకు మోదీ ఇతోథికంగా సాయపడుతున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వివరించారు. స్టీల్‌ప్లాంట్‌ను ఆదుకునేం దుకు గతంలో వాజపేయి, ఇప్పుడు మోదీ సర్కారు అందించిన సహాయా న్ని ప్రజలు గుర్తించాలని కోరారు. సుమారు రూ.11,500 కోట్ల గ్రాంట్‌ను ప్రధాని మోదీ స్టీల్‌ప్లాంటుకు అందించి ఆదుకునేందుకు యత్నిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలంతా కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత బీజేపీ తీసుకుందన్నారు. అగ్ర నాయకుల ప్రసంగాలకు పార్టీ శ్రేణుల నుంచి మంచి స్పందన వచ్చింది. అంతకుముందు పార్టీ నాయకులకు శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఓపెన్ టాప్ వాహనంపై నడ్డా, మాధవ్ తదితర నేతలు ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాల్స్‌ను సందర్శించారు. అరకు కాఫీ, ఏటికొప్పాక బొమ్మలు, కొబ్బరిపీచుతో తయారుచేసిన వస్తువులు, పొందూరు ఖాదీ ఉత్పత్తులను పరిశీలించారు. నడ్డాతో పాటు ఇతర ప్రముఖులకు జీసీసీ అధికారులు బహుమతులను అందించారు. అనంతరం వేదికపైకి చేరుకున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, జాతీయ సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్‌కు రాష్ట్ర నేతలు స్వాగతం పలికారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామ రాజు ఆధ్వర్యంలో జేపీ నడ్డా, మాధవ్‌లను గజమాలతో సత్కరించారు. అంతకుముందు సభా ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, విష్ణుకుమార్ రాజు, కామినేని శ్రీనివాస్, నడుకుదిటి ఈశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవ ర్గాల ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సభకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బీజేపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే సభా ప్రాంగణానికి రావడం మొదలుపెట్టారు. 11 గంటలకు ముఖ్య నాయకులు వేదికపైకి వచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు సభ సాగింది. వర్షం వచ్చినా ఆటంకం లేకుండా భారీ రెయిన్ ప్రూఫ్ టెంట్లు వేశారు.

# బంద్‌పై ప్రతిష్టంభన!

హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చల్లో ఎలాంటి స్పష్టత రాలేదు. ప్రైవేటు విద్యాసంస్థలన్నింటినీ మూకుమ్మడిగా మూసివేయాలని నిర్ణయించుకొని యాజమాన్యాలు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో సర్కారు చర్చలకు ఉపక్రమించింది. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో ప్రజా భవన్‌లో సమావేశమయ్యారు. ఇరుపక్షాల మధ్య నాలుగు గంటలపాటు జరిగిన చర్చల్లో ఎలాంటి స్పష్టత రాలేదని తెలిసింది. ప్రభుత్వం నుంచి ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాకపోవడంతో కళాశాలలు నడపటం కష్టంగా మారిందని, జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నామని యాజమాన్యాలు చెప్పాయి. తమకు రావాల్సిన బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేయాలని కోరాయి. అయితే ప్రభుత్వం నుంచి ఈ విషయంలో స్పష్టమైన హామీ రాలేదని యాజమాన్యాలు చెప్పాయి. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఫీజు బకాయిలు ఏకకాలంలో చెల్లింపు సాధ్యం కాదని, విడతల వారీగా చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పింది. కళాశాలలను మూసివేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరింది. విద్యాసంస్థల డిమాండ్లను ఇప్పటికిప్పుడు నెరవేర్చడం సాధ్యం కాదని, కళాశాలలు మూసివేయడం వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందని, నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని చెప్పింది. ఫీజుల చెల్లింపు విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన భరోసా రాకపోవడంతో కళాశాలల మూసివేత నిర్ణయంపై వెనక్కు తగ్గే విషయంలో యాజమాన్యాలు కూడా ప్రభుత్వానికి స్పష్టత ఇవ్వలేకపోయినట్టు తెలిసింది. సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఇరుపక్షాల మధ్య మళ్లీ చర్చలు జరగనున్నాయి.

# గుంటూరు జలమయం

పడింది. ప్రధాన రహదారులతో పాటు కాలనీలు నీట మునిగాయి. సెల్లార్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల్లోకి డ్రెయిన్లలోని నీరు ఉధృతంగా ప్రవహించడంతో కార్లు, ద్విచక్ర వాహనాలు నీట మునిగాయి. బ్రాడీపేట, లక్ష్మీపురం ప్రాంతాల్లో చెట్లు కూలి కార్లపై పడ్డాయి. కంకరగుంట, మూడొంతెనల ఆర్‌యూబీల కింద భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. గుంటూరు రైల్వేస్టేషన్‌లోకి కూడా వరద నీరు చేరడంతో కొన్ని రైళ్లను ఆలస్యంగా నడిపారు. కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, మెడికల్ కాలేజ్, జీజీహెచ్, కలెక్టర్ నివాసంలోకి కూడా వరదనీరు ప్రవహించింది. వర్షం ఆగిన తర్వాత ఒక్కసారిగా వాహన చోదకులు రోడ్లపైకి రావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయింది.

# టీమిండియా సూపర్ విక్టరీ

ఆసియా కప్ 2025లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం చెలాయించి 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. భారత బౌలర్ల ధాటికి పాకిస్థాన్ బ్యాటర్లు చేతులెత్తేయగా, 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా సునాయాసంగా ఛేదించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. సూర్య చివర్లో సిక్స్ కొట్టి మ్యాచ్ ను ముగించడం హైలైట్ గా నిలిచింది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే, వారి నిర్ణయం బెడిసికొట్టింది. ఆరంభం నుంచే భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పాక్ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ముఖ్యంగా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (3/18), అక్షర్ పటేల్ (2/18) తమ మాయాజాలంతో పాక్ మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీశారు. వీరితో పాటు జస్‌ప్రీత్ బుమ్రా కూడా రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. ఒక దశలో పాకిస్థాన్ 100 పరుగులు చేయడం కూడా కష్టమే అనిపించింది. చివర్లో షాహీన్ అఫ్రిది కేవలం 16 బంతుల్లో 4 సిక్సర్లతో 33 పరుగులు చేయడంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 127 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. అనంతరం 128 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. అభిషేక్ శర్మ కేవలం 13 బంతుల్లోనే 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 31 పరుగులు చేసి పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినప్పటికీ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (47 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు.

# జూబ్లీహిల్స్.. మనదే!

(మొదటి పేజీ తరువాయి)

మేయర్ గద్వాల విజయలక్ష్మి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ, సాంస్కృతిక విభాగం చైర్మన్ వెన్నెల గద్దర్‌తో పాటు పార్టీ డివిజన్ ఇన్‌చార్జులుగా పనిచేస్తున్న కార్పొరేషన్ చైర్మన్‌లు పాల్గొన్న ఈ సమావేశంలో.. ఉప ఎన్నికలో గెలుపునకు అవసరమైన కార్యాచరణపై ముఖ్యమంత్రి, పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ నేతలందరూ సమన్వయంతో పనిచేసి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ సూ చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరేలా కృషి చేయా లని ఆదేశించారు. 'జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచా రం చేయాలి. పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించాలి. అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది. అభ్యర్థి ఎవరైనా పార్టీ గెలుపు కోసం పనిచేయాల్సిన బాధ్యత మీపై ఉంది. మీ పనితీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటా. పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి' అని సీఎం స్పష్టం చేశారు. కాగా, ఈనెల 21వ తేదీ కల్లా నియోజకవర్గంలోని



407 పోలింగ్ బూత్‌లలో ప్రతి బూత్‌కు పదిమంది చురుకైన కార్యకర్తలను ఎంపిక చేసి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని సమావేశంలో నిర్ణయించారు.

# భారతీయుడి హత్య.. నిందితుడిని వదిలిపెట్టం

అమెరికాలోని టెక్సాస్‌లో భారత జాతీయుడు చంద్ర నాగమల్లయ్యను ఒక అక్రమ వలసదారుడు అత్యంత పాశవికంగా తల నరికి చంపిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని, చట్టపరంగా అత్యున్నత స్థాయిలో విచారణ జరిపిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ హత్యకు బైడెన్ ప్రభుత్వ అసమర్థ పాలనే కారణమని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో స్పందిస్తూ, "డల్లాస్‌లో ఎంతో గౌరవనీయమైన వ్యక్తి చంద్ర నాగమల్లయ్యను, ఆయన భార్యాబిడ్డల కళ్లెదుటే క్యూబా నుంచి వచ్చిన ఒక అక్రమ వలసదారుడు అత్యంత కిరాతకంగా తల నరికి చంపిన భయంకరమైన వార్త నా దృష్టికి వచ్చింది. అసలు మన దేశంలో ఉండకూడని వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు" అని పేర్కొన్నారు. నిందితుడికి గతంలో లైంగిక వేధింపులు, వాహనాల దొంగతనం, అక్రమ నిర్బంధం వంటి తీవ్రమైన నేర చరిత్ర ఉందని, అయినా బైడెన్ ప్రభుత్వం అతడిని సమాజంలోకి విడుదల చేసిందని ట్రంప్ విమర్శించారు. "ఇలాంటి నేరస్థుల పట్ల మెతక వైఖరికి నా హయాంలో కాలం చెల్లింది" అని ఆయన హెచ్చరించారు.

**అసలేం జరిగిందంటే..**

సెప్టెంబర్ 10న డల్లాస్‌లోని ఒక మోటెల్ వద్ద 41 ఏళ్ల చంద్ర నాగమల్లయ్యపై 37 ఏళ్ల యోర్డానిస్ కోబోస్-మార్టినెజ్ అనే వ్యక్తి కత్తితో దాడి చేసి, తల నరికి చంపేశాడు. అనంతరం మృతుడి తలను సమీపంలోని చెత్తకుండీలో పడేశాడు. ఈ దారుణ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగింది. పోలీసులు నిందితుడు మార్టినెజ్‌ను అరెస్టు చేసి, ఫస్ట్-డిగ్రీ మర్డర్ కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం (డీహెచ్‌ఎస్) కూడా స్పందించింది. నిందితుడిని దేశం నుంచి బహిష్కరించే ప్రక్రియను ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) ప్రారంభించిందని తెలిపింది. "బైడెన్ ప్రభుత్వం ఈ క్రిమినల్ అక్రమ వలసదారుడిని దేశంలోకి విడుదల చేయకుండా ఉంటే, ఈ దారుణమైన, అనాగరిక హత్యను పూర్తిగా నివారించవచ్చు" అని డీహెచ్‌ఎస్ అసిస్టెంట్ సెక్రటరీ ట్రిసియా మెక్‌లాఫ్లి ఒక ప్రకటనలో ఆరోపించారు. మార్టినెజ్‌ను బైడెన్ పరిపాలనలో 2025 జనవరి 13న ఐసీఈ కస్టడీ నుంచి పర్యవేక్షణ ఉత్తర్వులపై విడుదల చేసినట్లు అధికారులు వెల్లడించారు.



# నేను శివ భక్తుడిని.. నన్ను ఎవరు ఎంతగా తిట్టినా భరిస్తా

గౌహతి: విపక్ష కాంగ్రెస్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. పాకిస్తాన్ నుంచి పుట్టుకొస్తున్న ఉగ్రవాదులకు, మన దేశంలోకి అక్రమంగా చొరబడుతున్నవారికి ఆ పార్టీ మద్దతిస్తోందని మండిపడ్డారు. మన సైన్యానికి అండగా ఉండడానికి బదులు నిస్సిగ్గుగా ముష్కర మూకలను వెనకేసుకొస్తోందని ధ్వజమెత్తారు. చొరబాటుదారులను, దేశ వ్యతిరేక శక్తులను కాంగ్రెస్ కాపాడుతోందని ఆరోపించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆ పార్టీ నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు రాజకీయాలే ముఖ్యమని, దేశ ప్రయోజనాలను ఆ పార్టీ ఏనాడూ కాపాడలేదని నిప్పులు చెరిగారు. చొరబాటుదారులు మనదేశంలోకి ప్రవేశించి, భూములు ఆక్రమించుకొని, ఇక్కడే తిష్టవేసి జనాభా స్థితిగతులను మార్చేస్తామంటే సహించే ప్రసక్తే లేదని, వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ అస్సాంలో రెండో రోజు ఆదివారం పర్యటించారు. దరాంగ్ జిల్లాలోని మంగళ్‌దోయి, నుమాలీగఢ్‌లో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కామాఖ్య మాత ఆశీస్సుల వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని, ఈ పవిత్రమైన నేలపై అడుగుపెట్టడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. అస్సాంతో, అస్సాం ప్రజలతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. ప్రధానమంత్రి ప్రసంగం ఆయన మాటల్లోనే...

**తప్పో ఒప్పో ప్రజలే నిర్ణయిస్తారు**

"అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ నిన్ననే ఒక వీడియోను నాకు చూపించారు. పాటగాళ్లను, తైతక్కలాడేవాళ్లను బీజేపీ నెత్తిమీద పెట్టుకుంటోందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఒకరు విమర్శిస్తున్నట్లుగా ఆ వీడియోలో ఉంది. 2019లో అస్సాం గాయకుడు భూపేన్ హజారికాకు మేం భారతరత్న పురస్కారం ఇవ్వడాన్ని తప్పుపడుతూ ఆ మాజీ అధ్యక్షుడు మాట్లాడారు. 1962లో చైనా దురాక్రమణ సమయంలో అస్సాం ప్రజలకు అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేసిన గాయాలు ఇప్పటికీ మానలేదు. పైగా భూపేన్ హజారికాను కించపర్చడం ద్వారా ఆ గాయాలపై కాంగ్రెస్ ఉప్పు చల్లుతోంది. భూపేన్‌ను కించపర్చడం చూసి చాలా బాధపడ్డా. ప్రజలే నాకు యజమానులు. భూపేన్‌కు భారతరత్న ఇవ్వడం తప్పో ఒప్పో వారే నిర్ణయిస్తారు. ఆ మహా గాయకుడిని ఎందుకు అవమానించారంటూ కాంగ్రెస్‌ను ప్రజలు నిలదీయాలి.

అస్సాం ప్రజల కలలు నిజం చేయడానికి బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మన ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ అక్రమ వలసదారులను బయటకు పంపిస్తుండడం హర్షణీయం. భూములను వలసదారుల చెర నుంచి విడిపించి, మళ్లీ రైతులకు అప్పగిస్తున్నారు. ఆ భూముల్లో రైతులు, స్థానికులు వ్యవసాయ విప్లవం సృష్టిస్తున్నారు. చొరబాటుదారులు మన దేశంలోకి ప్రవేశించి, మన అక్కచెల్లెమ్మలను, తల్లులను అవమానిస్తామంటే చూస్తూ సహించాలా? జాతీయ భద్రతకు ముప్పుగా మారిన వారిని వదిలిపెట్టబోం. బయటకు తరిమికొట్టడం ఖాయం. చొరబాటుదారులకు సమాజంలో ఓ వర్గం నుంచి రక్షణ లభిస్తుండడం సిగ్గుచేటు. అక్రమంగా వలస వచ్చినవారి నుంచి అస్సాంను కాపాడేందుకు పోరాటం జరగాల్సిందే. చొరబాటుదారుల వల్ల మన దేశ జనాభాలో మార్పులు రాకుండా చూడడానికి 'నేషనల్ డెమొగ్రఫీ మిషన్' తీసుకొస్తున్నాం.

# అధికారంలోకి రాగానే.. అధికారికంగా విమోచనం

హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలోకి రాగానే హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని బిజెపి చీఫ్ ఎన్.రాంచందర్‌రావు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపా రు. కేంద్ర సాంస్కృతిక శాఖ అధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. నిజాం నిరంకుశ వైఖరిని ఎదిరిస్తూ ప్రజలు చేసిన పోరాటాలు, రజాకార్ల హింసాకాండ గురించి కళ్ళకు అ ద్దినట్లు ఉన్న పలు ఫొటోలను ప్రదర్శించారు. వీటి గురిం చి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఎంతో ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మజ్లిస్‌కు భయపడి విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు అయినా అధికారికంగా నిర్వహించడం లేదని ఆయన విమర్శించారు. అందరూ మజ్లిస్‌కు భయపడి అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలో తాము అధికారంలోకి రాగానే అధికారికంగా నిర్వహిస్తామన్నారు. గత రెండేళ్ళుగా కేంద్ర సాంస్కృతిక శాఖ అధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పుడు మూడో సారి నిర్వహించుకోబోతున్నామని ఆయన తెలిపారు. రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేసి సాధించుకున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ప్రసంగిస్తూ తెలంగాణలో అధికారంలోకి రాగానే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 17న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించబోయే విమోచన దినోత్సవానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇంకా కేంద్ర మంత్రులు గజేంద్ర షెకావత్, జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, మహారాష్ట్రకు చెందిన పలువురు



మంత్రులు, రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొంటారు. అదే రోజున ఉదయం సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని పార్కులో మాజీ ప్రధాని దివంగత ఎబి వాజ్‌పేయ్ విగ్రహాన్ని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆవిష్కరిస్తారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగల అభివృద్ధికి కృషి చేయాలి



నాచారం, సెప్టెంబర్14(వాయిస్ టుడే):రాష్ట్రంలో అత్యంత వెనుకబడి ఉన్న మాదిగల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని మాదిగ హక్కుల జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ లు కోరారు. సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ లో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బందు కంటే ఎక్కువ అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు 12 లక్షల రూపాయలు అందిస్తామని చెప్పి నేడు దాని ఊసే ఎత్తడం లేదన్నారు. రాజీవ్ యువ వికాసం పేరుతో అప్లికేషన్లు తీసుకున్నా, అది కూడా దరఖాస్తుల తోనే ఆగి పోయిందన్నారు. అన్నిటికీ మించి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎటు పోతున్నాయో ఎవరికీ తెలియదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫుట్వేర్ డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఇండస్ట్రీ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తమిళనాడు , కర్ణాటక రాష్ట్రంలో వేలాది కోట్ల రూపాయల తోలు పాదరక్షలు ఎగుమతుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయం అర్జిస్తున్నాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని లెదర్ ఇండస్ట్రీస్ పార్కును పునరుత్పాదన చేయగలిగితే రాష్ట్ర ప్రభుత్వానికి వేలాది కోట్ల ఆదాయం వస్తుందన్నారు. అంతర్జాతీయ స్థాయి ఎగుమతులు మొదలు చేయవచ్చన్నారు. లెదర్ ఇండస్ట్రీ పార్కుల ద్వారా ఐదు లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని మరియు పరోక్షంగా 10 లక్షల మంది అన్ని వర్గాలకు ఉపాధి దొరుకుతుందన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి లిడ్ క్యాప్ భూములు కబ్జాకు గురికాకుండా పరిరక్షించాలన్నారు. మాదిగలకు మరియు ట్రైనింగ్ తీసుకున్న చర్మకారులకు లెదర్ ఇండస్ట్రీస్ పార్కుల తో ఉపాధి కల్పించి నూతన టెక్నాలజీ ద్వారా లెదర్ ఇండస్ట్రీస్ వారికి కేటాయించాలని ఈ సందర్భంగా సురేందర్, మాదిగ శంకర్ మాదిగలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి బలహీన వర్గాల విద్యార్థులకు ఉపశమనం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగుల విశ్వాసాన్ని కోల్పోయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద,మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన నిరుద్యోగ విద్యార్థులు ఎన్నో ఒడిదుడులను ఆటుపోట్లను ఎదుర్కొని ఉద్యోగం కోసం పాటుపడుతుంటే రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వారికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయన్నారు. గ్రూప్ వన్ విషయంలో హైకోర్టు సూచించిన విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శ్యామ్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రేణికుంట్ల కుమార్, నాయకులు సాల్మన్ మాదిగ, జిల్లా నాయకులు కరుణాకర్ మాదిగ,కొలుగురి విజయ్ కుమార్ మాదిగ, పోత్తూరి రమేష్ మాదిగ, విద్యార్థి విభాగం ఓయూ అధ్యక్షులు బొర్ర శాంతి కుమార్, శ్రీనివాస్ మాదిగ,స్వామి మాదిగ, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## మాలల రణభేరీ మహాసభను విజయవంతం చేయాలి: చెన్నయ్య

నాచారం (వాయిస్ టుడే): పరేడ్ గ్రౌండ్లో నవంబర్ 2న మాలల రణభేరీ మహాసభను విజయవంతం చేయాలనీ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం తార్నాక డివిజన్ లాలాపేటలో మాల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చెన్నయ్య ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. సంఘం పటిష్టతకు గ్రేటర్ హైదరాబాద్లో అన్ని ప్రాంతాల్లో మాల సంఘం కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం ఆశాస్త్రీయంగా చేసిన ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అనంతరం మాల మహానాడు తార్నాక డివిజన్ ప్రధాన కార్యదర్శిగా చింతలక్కు చెందిన ఎం. రాజయ్య(చిన్న)ను నియమించారు. ఈ సందర్భంగా తార్నాక డివిజన్ మాల సంఘం ప్రధాన కార్యదర్శి రాజయ్య మాట్లాడుతూ మాలల రణభేరీ మహా సభకు వేలాదిగా తరలి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుంగ లక్ష్మణ్, హరిబాబు%ౌ



## మేధస్సుతో ఆడే క్రీడ చదరంగం

నాచారం (వాయిస్ టుడే):మేధస్సు తో ఆడే ఆట చదరంగం అని ప్రతి పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. లాలాపేట్ లో నిర్వహించిన తెలంగాణ ఓపెన్ చిల్డ్రన్ చెస్ టోర్నమెంట్ రాంచందర్ రావు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ డైరెక్టర్ నిషా విద్యార్థి లు ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు.. ఆయన మాట్లాడుతూ చదరంగం క్రీడలో చాలామంది తెలుగు క్రీడాకారులు రాణిస్తున్నారని, హంపి, హరికృష్ణ, హారిక లాంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని రాణించాలని సూచించారు. నిర్వాహకుడు శ్రీరామ్ మాట్లాడుతూ అండర్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మరియు కర్ణాటక రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా 350 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. పోటీలలో విజేతలకు ట్రోఫీ తో పాటు లక్ష రూపాయల నగదు బహుమతిని అందిస్తామని, పోటీలలో పాల్గొన్నవారికి సర్టిఫికేట్ అందిస్తామని తెలిపారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



నాచారం (వాయిస్ టుడే):మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తార్నాక డివిజన్ సీపిఐ కార్యదర్శి సయ్యద్ గౌస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మాట్లాడుతూ మహమ్మద్ ముస్తాఫా పుట్టిన రోజు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలకు శుభవార్తగా పేర్కొన్నారు. ప్రజలందరికి మిలాద్ ఉన్ నబీ శు భాకాంక్షలు తెలియజేశారు.




## చేనేత రంగంపై కేంద్రం జీరో జీఎస్టీని ప్రకటించాలి

### డాక్టర్ చిక్కా దేవదాసు, జాతీయ అధ్యక్షులు చేనేత వర్గాలు చైతన్య వేదిక

నాచారం (వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్ర ఉత్పత్తులు, ముడి సరుకుల పై వెంటనే జీఎస్టీ ని పూర్తిగా తొలగించి జీరో జీఎస్టీ ప్రకటించి చేనేత రంగాన్ని కాపాడాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత దేశ సంస్కృతి, సాంప్రదాయ, వారసత్వ సంపదగా విరాజిల్లుతున్న చేనేత రంగం భారత దేశ మహిళలు కట్టుకొనె చేనేత చీరల మీద పద్దెనిమిది శాతం జీఎస్టీ ని కేంద్ర ప్రభుత్వం విధించడం మనేది చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందని, ఈనెల 22 న జీఎస్టీ 56వ కౌన్సిల్ సమావేశంలో అమలు చేస్తున్న కార్యక్రమాన్ని విరమించుకోవాలని జీరో జీఎస్టీ ప్రకటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి చిక్కా దేవదాసు విజ్ఞప్తి చేశారు. భారత దేశ వ్యాప్తంగా కోటి ఇరువై ఐదులక్షల కుటుంబాలు చేనేత రంగం మీద పనిచేస్తూ జీవనోపాధి పొందు తూన్న యని ఇప్పటికే దేశంలో నిరుద్యోగత ఉంది జీఎస్టీ ద్వారా మరింత నిరుద్యోగత పెరిగె అవకాశం ఉందని చిక్కా దేవదాసు అన్నారు. కార్ల కు,విలాస వస్తువు లకు, పెద్ద పెద్ద బహుళజాతి కంపెనీలకు జీఎస్టీ ని తగ్గించి గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలు తక్కువ పెట్టుబడులతో జీవనోపాధి పొందుతున్న చేనేత కార్మికుల ను ను చేనేత పరిశ్రమను నాశనం చేసే కుట్రలో భాగమే జీఎస్టీ అని చిక్కా దేవదాసు ఆవేదన వ్యక్తంచేశారు. ఒక వైపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వదేశీ ప్రభుత్వం,మెకిన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా, అని గొప్పలు చెప్పుకొంటున్న కేంద్ర ప్రభుత్వం అన్ని చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ ని విరమించుకోవాలని లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని చిక్కా దేవదాసు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, సుమలత, గీత తదితరులు పాల్గొన్నారు.

## హెచ్సిడిసిలో ముగిసిన క్యాంపస్ రిక్రూట్మెంట్




హైదరాబాద్: సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎంఎస్ఎన్ ప్రయోగశాలల కోసం ఉస్మానియా విశ్వదేవాలయం లోని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్ లో సి ఎఫ్ ఆర్ డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని హెచ్సిడిసి డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ చరణ్, ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ నుండి హెచ్ఆర్తో పాటు హెచ్సిడిసి, ఓయు, హెచ్సిడిసి, ఓఆర్ఓ సమికార్డినేటర్ సూర్యవల్లిలు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి, ప్రొఫెసర్ జి. విజయ చరణ్ మాట్లాడుతూ ఇది విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. పాల్గొనే వారిని ఉత్సాహ భరితమైన ప్రతిస్పందన పై ఆమె అభినందించింది, నియామక ప్రక్రియలో తమ వంతు కృషి చేయమని వారిని ప్రోత్సహించింది. డాక్టర్ యుశిక్షణ, క్రమశిక్షణ స్థిరమైన పనితీరు ద్వారా విజయం యొక్క నిచ్చెన ఎక్కడానికి ఈ బంగారు అవకాశాన్ని ఎక్కువగా ఉపయోగించుకోవాలని సూర్యవల్లి విద్యార్థులకు సలహా ఇచ్చారు. 130 మందికి పైగా విద్యార్థులు చురుకుగా పాల్గొన్న ఈ క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ లో ప్రీ-ప్లేస్మెంట్ చర్చ, వ్రాతపూర్వక పరీక్ష, సాంకేతిక రౌండ్లు ను నిర్వహించారు. ఎంపిక అయిన విద్యార్థులకు వారి ఎంపిక గురించి ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ తెలియజేస్తుందన్నారు.

## దర్శనం సాయి ప్రణవ్ కు రెండు గోల్డ్ మెడల్స్

### డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ ఘనత....




సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో తార్నాక డివిజన్ లాలపేట కి చెందిన దర్శనం సాయిప్రణవ్ మొదటి స్థానంలో నిలిచి రెండు గోల్డ్ మెడల్స్ సాధించాడు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయస్సు మధ్య వారికి 500, 1000 మీటర్ల రేసింగ్ పోటీలను మొయినాబాద్ లో నిర్వహించారు. ఈ రెండు పోటీలలో సాయి ప్రణవ్ మొదటి స్థానంలో నిలిచి రెండు బంగారు పతకాలు సాధించారు. సాయి ప్రణవ్ తర్నాకలోని నారాయణ స్కూల్లో 10వ తరగతి చదువుతున్నాడు. సాయి ప్రణవ్ గతంలో జాతీయ స్థాయి పోటీలలో కూడా పాల్గొన్నారు. ఈ మేరకు ఆయనకు ఆయన కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వతంత్ర టీవీ చంద్రకాంత్ సౌమ్య ఫ్లెక్సి ప్రింటింగ్ షాప్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ లోని ఓల్డ్ శివాలయం ఎదురుగా స్వతంత్ర టీవీ చంద్రకాంత్ సౌమ్య ఫ్లెక్సి ప్రింటింగ్ షాప్ ను టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, గొట్టుముక్కల దేశాల్, రమేష్, మేకల సుదర్శన్, వలకొండ ప్రభాకర్ రావు, ఉదయగిరి శ్రీనివాస్ లు, ఆనంద్ రావు, సతీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు...



## 3 రోజుల పటు హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలోలి జ్యువెల్లరీ ఎగ్జిబిషన్

వారసత్వంగా 1964లో స్థాపించబడిన ఆభరణాల వ్యాపార వేదిక. PMJ హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో ప్రపంచంలోనే అతిపెద్ద బ్రైడల్, హాఫ్-సారీ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించింది. సమకాలీన వజ్రాలు, విభిన్న రంగుల రత్నాలు (జెమ్‌స్టోన్స్), సాంప్రదాయ పోల్కీలతో పాటు టెంపుల్ జ్యువెల్లరీ కళాఖండాలు, ఆకర్షణీయమైన జాదువా, కుందన్ సెట్‌లలో 20,000కు పైగా సరికొత్త డిజైన్‌లను వధువుల కోసం, హాఫ్-సారీ వేడుకలు, ఫ్యామిలీ ఫంక్షన్లు, రోజువారీ దుస్తులు కోసం ప్రదర్శిస్తున్నారు. PMJ జ్యువెల్స్ ఛైర్మన్ కుశాల్ కంకారియా, PMJ జ్యువెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కంకారియా ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.




## అభివృద్ధే లక్ష్యంగా కృషి

### రాగం నాగేందర్ యాదవ్

### కమాన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే): శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. డివిజన్ లోని ఇందిరానగర్ లో నూతనంగా నిర్మించబోయే కమాన్ పనులకు ఆదివారం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన నాగేందర్ యాదవ్ కు స్థానికులు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం, స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ ప్రెసిడెంట్ ఆఫ్జల్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, మహమ్మద్, సత్తార్, దినేష్, సుధాకర్, ముకేష్, అన్వర్, అబ్రర్, శేఖర్, వెంకటేష్, ముక్సిద్, అహ్మద్, మొసీన్, సయ్యేద్, సతీష్, ఫయుమ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 15 సెప్టెంబరు 2025

# భద్రాచలంలో 28న భారీ బహిరంగ సభ

**మాజీ ఎంపీ. సోయం బాపూరావు....**

**ఓయూలో ఆదివాసి 9 తెగల రాష్ట్ర స్థాయి మేథోమథన సమావేశం....**



సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆదివాసీల హక్కుల సాధనకై సెప్టెంబర్ 28 న ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మాజీ ఎంపీ. సోయం బాపూరావు తెలిపారు. ఆదివాసి 9 తెగల రాష్ట్రస్థాయి మేథో మధనం కార్యక్రమాన్ని ఆదివాసీ 9 తెగల ఐక్య కార్యచరణ కమిటి అధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని గెస్ట్ హౌస్లో ఆదివారం నిర్వహించారు. అనంతరం బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్ను వారు అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సోయం బాపూరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హైదరాబాద్ డిసెంబర్ 9 న, తరువాత ఢిల్లీలో సైతం భారీ ఎత్తున బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ సభలకు ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెల్లం వెంకటరావు, నేను ఇద్దరం తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా జాతి కోసం పోరాటం చేస్తున్నామని వివరించారు. ఉద్యమాన్ని శాంతియుతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 9 ఆదివాసీ తెగలకు చెందిన మేధావులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రజా సఘాలైన తుడుం దెబ్బ, సంక్షేమ పరిషత్ ఆదివాసీ సేన, విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, వి.ఎస్ఈయూ, మహిళా చైతన్య శక్తి ఆధార్ సొసైటీ నాయకుల తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జాతి ప్రయోజనాలు, అస్థిత్వం కోసం సమావేశమై రానున్న రోజుల్లో నిర్వహించబోయే ఉద్యమ కార్యచరణ, రాష్ట్ర స్థాయి ఐక్య కార్యచరణ సమితి ఏర్పాటు పై చర్చించారు. ఈ సందర్భంగా ఆదివాసీ 9 తెగల సమన్వయ కర్త చందు రామకృష్ణ మాట్లాడుతూ చట్టబద్ధత లేని అంశాన్ని భారత రాజ్యాంగం ఆర్టికల్ 342(2) ప్రకారం లంబాడి, బంజారా, సుగాలీలను ఎస్టీ జాబితాల్లో కలవలేదన్నారు. అందుకు సంభందించి పూర్తి ఆధారాలు గెజిట్ నోటిఫికేషన్లు అనాడు వేసిన క మిషన్ల రిపోట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆధార్ సొసైటీ రాష్ట్ర నాయకు గొంది వెంకటరమణ, మెట్ల పావయ్య, సీతారాములు, భాస్కరరావు, తెల్లం వెంకటేశ్వర్లు, గోడాల జనార్ధన్, పోడియం, బాలరాజు, మడకం శ్రీనివాస్, తుడుం బ నాయకులు మైపటి అరుణ్ కుమార్, కొటెం వెంకటేశ్వర్లు, ముక్త రాజు, కల్తి సత్యనారాయణ, రామస్వామి, వారి కృష్ణ, అదివానీ సేన నాయకులు కోషా లత్ రావు భట్లు వెంకటేశ్వర్లు సుమ్మడి సుధీర్, అజయ్ పాపారావుతో పాటు, వెంకటేశ్వర్లు తో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీ హాస్టల్‌పై బీఆర్ఎస్ ఆకతాయిల దాడిని ఖండించిన కాంగ్రెస్ యువ నాయకుడు శివ చౌదరి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): కూకట్ పల్లి కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నంబర్ 3లోని ఓ హాస్టల్‌పై శనివారం అర్థరాత్రి బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగానికి చెందిన ఆకతాయిలు దాడి చేసిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ దాడిని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ చౌదరి ఘాటుగా ఖండించారు. బాలాజీనగర్ డివిజన్ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అలియాస్ అన్నవరం అండ్ గ్యాంగ్ మద్యం మత్తులో హాస్టల్‌లోకి చొరబడి తలుపులు పగలగొట్టి, అద్దాలను ధ్వంసం చేస్తూ విద్యార్థులపై దాడి చేశారు. ఈ దౌర్జన్యంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికుల ద్వారా ఈ సంఘటన ను తెలుసుకున్న శివ చౌదరి ఆదివారం హాస్టల్‌ను సందర్శించి బాధితులను పరామర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాన్ని చేతిలోకి తీసుకుని హాస్టల్లోకి చొరబడి దాడులు చేయడం అనాగరికం అన్నారు. తలుపులు, అద్దాలను ధ్వంసం చేయడం విద్యార్థుల భద్రతకు ముప్పు అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో రాత్రివేళ బయటకు రావడానికి కూడా భయం వేస్తోందని, బైకులపై తిరుగుతూ అమ్మాయిలపై అసభ్యకర ప్రవర్తన చేస్తున్నారని, మద్యం మత్తులో దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు ఆయనకు తెలిపారు. జరిగిన సంఘటనలపై కార్పొరేటర్లపై ఆయన పలు ప్రశ్నలు వేశారు. బాలాజీనగర్, కేపీహెచ్‌బీ కార్పొరేటర్లు ఈ ఘటనలపై ఎందుకు స్పందించడం లేదు? తమ పరిధిలోనే విద్యార్థులు, యువతులపై దాడులు జరిగినా మౌనంగా ఎందుకు కూర్చున్నారు ? అని శివ చౌదరి ప్రశ్నించారు. అంతేకాకుండా దాడి విషయాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు శివ చౌదరి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల భద్రత కోసం కృషి చేసే నాయకుడు బండి రమేష్ అని అన్నారు ఇలాంటి ఆకతాయి దాడులను అసలు ఉపేక్షించరన్నారు. కాంగ్రెస్ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఆకతాయిల దౌర్జన్యాన్ని కాంగ్రెస్ ఎప్పటికీ సహించదని, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## క్రావ్ మాగా పోటీల రెఫరీలను అభినందించిన సౌమ్య మిశ్రా ఐపీఎస్

హైదరాబాద్, సెప్టెంబర్ 14: ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రాంగణంలో జరిగిన 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ %-% 2025లో భాగంగా క్రావ్ మాగా విభాగం పోటీలు విజయవంతంగా జరిగాయి. ఈ విభాగంలో నేషనల్ పోలీస్ అకాడమీ నుండి రెఫరీలుగా వ్యవహరించిన అబ్దుల్ సమద్, అబ్బయ్‌లను తెలంగాణ జైలు శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డా. సౌమ్య మిశ్రా మాట్లాడుతూ "క్రీడా పోటీల విజయవంతమైన నిర్వహణకు న్యాయమైన తీర్పులు అత్యంత ప్రధానమైనవి. ఈ క్రావ్ మాగా విభాగంలో అబ్దుల్ సమద్, అబ్బయ్ లాంటి అనుభవజ్ఞులు రెఫరీలుగా వ్యవహరించడం వల్ల పోటీలు మరింత ప్రతిష్టాత్మకంగా, న్యాయపూర్వకంగా జరిగాయని అన్నారు. క్రీడాకారుల ప్రతిభను సరైన రీతిలో వెలికి తీయడంలో, వారికి ప్రోత్సాహాన్ని అందించడంలో వారి పాత్ర అమూల్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జైలు శాఖ ఐజీ ఎన్. మురళి బాబు, డీఐజీ డా. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## నందకుమార్ యాదవ్ నివాసానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే): ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ సతీమణి అనురాధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రివర్యులు, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శేరిలింగంపల్లి గ్రామం రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు. అనురాధ త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యునిగా శేషంపల్లి నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నిక



జోగులాంబ గద్వాల జిల్లా,సెప్టెంబర్ 14 : ఆదివారం మెదక్ జిల్లాలోని (హైదరాబాద్) పార్చన్ గ్రీన్ హౌస్,ముసాయిపేట తూప్రాన్ లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు పటేల్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ పెద్ది పెంటయ్య ఆధ్వర్యంలో మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామానికి చెందిన నర్సింహులు ను తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేసి,శాలువతో ఘనంగా సన్మానించి ప్రకటించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ....రాష్ట్ర స్థాయి మున్నూరు కాపు సంఘానికి శేషంపల్లి నరసింహులు సేవలు,సూచనలు సంఘానికి అభివృద్ధికై ఎంతో అవసరమని, అదేవిధంగా ఇప్పటివరకు విద్యాపరంగా విద్యార్థులకు ఆయన అందించిన సేవలు గొప్పవని కొనియాడారు. అందుకే రాష్ట్రస్థాయిలో మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేషంపల్లి నర్సింహులు మాట్లాడుతూ.... మున్నూరు కాపు సంఘ కార్యవర్గ సభ్యునిగా ఇచ్చిన పదవిని వినియోగించుకొని సంఘ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## నూతన కార్యవర్గం ఎన్నిక

### పద్మావతి కాలనీ పేస్-2 సర్వసభ్య సమావేశం

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 14 మేడిపల్లి : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మావతి కాలనీ ఫేస్ 2, నూతన కార్యవర్గం ఆదివారం ఉదయం కాలనీ సర్వ సభ్య సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుత కమిటీ కాల పరిమితి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,నూతన కమిటీ నీ ఈరోజు ఎన్నుకోవడం జరిగినది. నూతన కమిటీ సభ్యులు,గౌరవ అధ్యక్షుల బెజడి బ్రహ్మం, అధ్యక్షులు బద్దం మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుర్ర అమర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్టిపాటి సబ్రహ్మణ్యం, కోశాధికారి జి. విజయ్ సింగ్, సంయుక్త కార్యదర్శి ఇంద్రగంటి వెంకటాచారి, చౌద వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వైసర్ పెరుమాళ్ స్వామి, అడ్వైజర్ సుబ్బా రావు, కార్యవర్గ సభ్యులు, కాస రాజు, నైనాకంటి లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులను ఎన్నుకోవడానికి పాల్గొన్న కాలనీ వాసులకు, నూతన కమిటీ సభ్యులకు బెజడి బ్రహ్మం శుభాకాంక్షలు తెలిపారు.






# లోక్ అదాలత్‌లో కేసుల సత్వర పరిష్కారం

## జిల్లా న్యాయమూర్తి వినోద్ కుమార్

హైదరాబాద్ బీ సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): నగర పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఆయా ప్రాంతాలలో ఇరుపక్షాల పరస్పర సహకారంతో పెండింగ్ కేసులు పరిష్కరించుకోవాలని నాంపల్లి ఒకటవ అదనపు జిల్లా జడ్జి వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాజీ మార్గము రాజ మార్గమని తెలిపారు. ఈ నేపథ్యంలో లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడిన కేసులలో ఇరుపక్షాలు విజయం సాధిస్తారని అన్నారు. ఈ సందర్భంగా నగర అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్) విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ లోకదాలత్ లో పరిష్కరించబడే కేసులలో కక్షిదారులను గుర్తించి వారికి నోటీసులు అందజేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అనంతరం నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవి కిషోర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ రోజున కోర్టుకి వచ్చే కక్షిదారులకు తమ కమిటీ ద్వారా ఉచితంగా భోజన వసతిని కల్పించామన్నారు. హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (సెషన్స్ డివిజన్) కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ జావీద్ పాషా మాట్లాడుతూ న్యాయ వాదులు, కక్షిదారులు పోలీసులు తమ వంతు సహకారాన్ని అందించి లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు.

జాతీయ నాయ్య సేవాధికార సంస్థ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (సెషన్స్ డివిజన్) ఆధ్వర్యంలో నాంపల్లి క్రిమినల్ కోర్టు, సికింద్రాబాద్ కోర్టులు, మనోరంజన్ కాంప్లెక్స్ లోని ప్రత్యేక కోర్టులు, రైల్వే కోర్టులు, పురాని హవేలీ లోని ఇంటిగ్రేటెడ్ ఫ్యామిలీ కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. రాజీకి యోగ్యమైన కాంపౌండ్ టేబుల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, విద్యుత్ చోరీ కేసులు, ఈ పెట్టి కేసులు, భార్యాభర్తల కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యూడిషల్ అధికారులు, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, రామిరెడ్డి, న్యాయవాదులు కొండూరు వినోద్ కుమార్, టి శ్రీనివాస్ శర్మ, నసీం భాను, విజయలక్ష్మి, రఘు దుర్గా పాల్గొన్నారు.

# సెప్టెంబరు 17న.. తెలంగాణ స్వతంత్ర దినం ప్రభుత్వం ఘనంగా జరుపుకోవాలి

## భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి

## తెలంగాణ ప్రజలు ఇండ్లపై జాతీయ జెండాను ఎగరేయాలి

## మాజీ ఎమ్మెల్యే, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ కొమ్మిడి నర్సింహారెడ్డి పిలుపు



యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):- సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు తమ తమ ఇండ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ కొమ్మిడి నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 అనేది ఒక తేదీ కాదని తెలంగాణ కు నిజమైన స్వతంత్రం సిద్ధించిన రోజు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పరాయి ఆధిపత్య శక్తులను ఖండించే క్రమంలో కొందరు రాజకీయ నాయకులు సెప్టెంబర్ 17 ను రాజకీయాలకు వాడుకుంటున్నారన్నారని పేర్కొన్నారు. ఒకరిని ఖండించడంకోసం మరొకరిని ఎత్తుకోవడం చేస్తున్నారన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా తెలంగాణ ప్రజలకు సెప్టెంబరు 17 ఒక ప్రత్యేకమైన రోజని, తెలంగాణ స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఆ రోజును విద్రోహ దినమని కొందరు, విలీనదినమని మరికొందరు వాదిస్తున్నారని పేర్కొన్నారు. కానీ ఈ అవకాశవాద రాజకీయ నాయకులు ఒక మౌలిక అంశాన్ని విస్మరిస్తున్నారు. పార్టీలు, వారి రాజకీయ సిద్ధాంతాలు, వాదోపవాదాలతో నిమిత్తం లేకుండా ఆరోజు తెలంగాణ ప్రజలు సంబరాలు జరుపుకున్నారని గుర్తు చేశారు. భూస్వామ్య, రాచరిక ప్రభువు ప్రజాస్వామిక ప్రభువు ఎలా అవుతాడో ఈ రాజకీయ నాయకులు చెప్పాలని తన ప్రకటన లో డిమాండ్ చేశారు. నిజాం హైదరాబాద్‌లో నిర్మించిన మహాసౌధాలు, విశ్వవిద్యాలయాలు ఎస్టాబ్లిష్‌మెంట్ కోసమే, సామాన్య జనంకోసం కాదన్నారు. అలాగే చెరువులు తవ్వించి, ప్రాజెక్టులు కట్టించినా అంతిమంగా అవి నైజాం, ఆయన తాబేదార్లకే ఉపయోపడ్డాయని తెలిపారు. తెలంగాణలో నిజాం పాలనలో ఉన్నది పచ్చి భూస్వామ్య సమాజం. అత్యంత హేయమైన వెట్టిచాకిరీ, దాస్యం, దోపిడీ, అప్రజాస్వామిక ధోరణులకు తెలంగాణ వేదికైంది. తెలంగాణ ప్రజలు బలయ్యారు. పటేల్, పట్వారీ,భూస్వామి ఏది చెప్పితే అదే చెలామణి అయ్యింది. ఎన్నికలు లేవు, ప్రజాప్రతినిధులు లేరు. దొరలు,భూస్వాములు, దేశ్‌ముఖులు జనాన్ని ఎంతగా పీడించుకుతిన్నారో, ఎంతగా పెత్తనం చెలాయించారో నేటి పాలకులు, రాజకీయ నాయకులు తెలుసుకోవాలని సూచించారు.

అయితే భూస్వామ్య కుటుంబాల నుంచి వచ్చిన అతి కొద్దిమంది నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా గళమెత్తి గర్జించి ప్రజల పక్షాన నిలబడి పోరాడిన మాట వాస్తవం. నిజాం ప్రజాస్వామిక వాది కాదు. ఆ రోజు అటు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కానీ, ఇటు కమ్యూనిస్టు పార్టీగానీ పోరాడింది నిజాం నుంచి విముక్తి పొందడం కోసమే. అందుకే 1948 సెప్టెంబరు 17న కేంద్రం పంపిన సేనలు హైదరాబాద్‌ను స్వాధీనం చేసుకున్నప్పుడు తెలంగాణ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సీమాంధ్రుల గుప్పిట్లో బందీ అయిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పుడు 2014 జూన్ 2న ఎంత సంబురపడ్డారో,

నిజాం, అతని సైన్యం చేరవీడిన సెప్టెంబర్ 17వ తేదీన కూడా నాటి తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఇంత కంటే ఎక్కువగా సన్తజోసించారని కొమ్మిడి నర్సింహారెడ్డి తెలిపారు. భారత సైనిక చర్య వల్ల ఒక భూస్వామ్య ప్రభుత్వం అంతరించి, ఒక జాతీయ ప్రజాస్వామిక ప్రభుత్వానికి బీజం పడటానికి సెప్టెంబర్ 17న తెలంగాణ కు సిద్ధించిన స్వంతత్రమే కారణం.

తెలంగాణ అస్తిత్వం ప్రతీకలను పునరుద్ధరించేందుకు కృషిచేస్తామని చెప్తున్న పాలకులు, రాజకీయ నాయకులు రాష్ట్రానికి స్వాతంత్ర్యం వచ్చిన సెప్టెంబర్17వ రోజును ఎలా విస్మరిస్తారని ఆయన ప్రశ్నించారు. ఆగస్టు 15న తెలంగాణ కు స్వాతంత్రం రాలేదని, తెలంగాణకు స్వాతంత్ర్యం సెప్టెంబరు 17న వచ్చింది అనే నిజాన్ని నేటి పాలకులు గుర్తించి భవిష్యత్తు తరాలకు తెలిసేలా సెప్టెంబర్17న తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ స్వతంత్ర వేడుకలను నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని సూచించారు. లేదంటే తెలంగాణ పోరాట చరిత్రను అవమానించడం అవుతుందని కొమ్మిడి నర్సింహారెడ్డి తన ప్రకటన లో పేర్కొన్నారు.



## రాయికల్‌లోని అంబెడ్కర్ విగ్రహం వద్ద కుంటను పరిశీలించిన మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి

### రాయికల్ పట్టణంలోని పలు కుంటలు కాల్వర్టులు పరిశీలించారు

రాయికల్ సెప్టెంబర్14 వాయిస్ టుడే: నిధులు సమస్య కాదు అంబెడ్కర్ విగ్రహం సమీపంలోని కుంట సుందరికరణ ప్రధానం కుంట చుట్టూ డ్రైనేజీ నిర్మాణం చేయాలని అన్నారు. మురికి నీరు కుంటలో చేరకుండా చుట్టూ డ్రైనేజీ నిర్మాణం చేస్తే రాయికల్ పట్టణంలో మరో హుస్సేన్ సాగర్ లాగా రాయికల్ పట్టణ నడి ఒడ్డున సుందరికారంగా ఆహ్లాదకరమైన పర్యాటక కేంద్రంగా మారుతుంది అన్నారు. నిధులు సమస్య కాదు అని అన్నారు. ప్రభుత్వం ప్రతి మున్సిపల్‌కి 15 కోట్లు మంజూరు చేస్తుంది. రాయికల్ పట్టణానికి కూడా 15 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. అధికారులతో ఫోన్ లో మాట్లాడిన జీవన్ రెడ్డి ఇటిక్యాల్ వెళ్తున్న దారిలో రోడ్ల పై నీరు నిలిచి దోమల బెడద ఉంది డెంగ్యూ వచ్చే అవకాశాలు ఉన్నాయి రాయికల్ లో డెంగ్యూ తీవ్రత ఏ విందంగా ఉందొ మీకు తెలుసు అయిన ఇలాంటి నిర్లక్ష్యం ఏంటి అని అధికారులను ప్రశ్నించారు. తక్షణమే సమస్య పరిష్కరించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజరెడ్డి, మండల్ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్,కొయ్యడి మహిపాల్,ఏలేటి జలంధర్ సీనియర్ నాయకులు బాపురపు నర్సయ్య, కొత్తపెల్లి గోపాల్,దాసరి గంగధర్,గుండేటి ఆనందం ,గడ్డ లింగారెడ్డి, కొమురయ్య,రాకేష్ నాయక్,మహమ్మద్ షకీర్,బొద్దుల శివ కుమార్ ,కడకుంట్ల నరేష్,రాజరెడ్డి,రవి,రాజేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## హరికథ సినిమా విడుదల తేదీ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి

### నవంబర్ 7న విడుదల కానున్న మూవీ

### మక్తల్ వాసులు తీసిన సూపర్ హిట్ కావాలన్న మంత్రి



మక్తల్ సెప్టెంబర్ 14 వాయిస్ టుడే ప్రతినిధి: ఐరావత సినీ కల్చర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మితమైన హరికథ సినిమా విడుదల తేదీ పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక, డెయిరీ, క్రీడా యువజన, మత్స శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. నవంబర్ 7వ తేదీన హరికథ సినిమా విడుదలవుతుందని ప్రకటించారు. మక్తల్ ప్రాంత వాసులతో రూపొందించబడిన హరికథ సినిమా భారీ స్థాయిలో సూపర్ హిట్ అయి, ఈ ప్రాంత వాసులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. దర్శకుడు అనుదీప్ రెడ్డి తో పాటు నిర్మాతలు రంజిత్ గౌడ్, వివేకానంద ,రాఘవేందర్, కవిత.. అందరూ ఈ ప్రాంత వాసు లేనని, చాలావరకు మక్తల్ నియోజకవర్గం లోని చుట్టుపక్కల ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్ లలో సినిమా ఆవిష్కరించారని, పూర్తిగా కుటుంబ సభ్యులందరూ కలిసి సినిమాను ఎంజాయ్ చేయవచ్చని, నవంబర్ 7వ తేదీన విడుదలవుతున్న హరికథ సినిమాను ఈ ప్రాంత వాసులే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అందరూ వీక్షించాలని కోరారు. చిత్ర దర్శకుడు అనుదీప్ రెడ్డి మాట్లాడుతూ.. హరికథ సినిమా వినూత్నమైన సినిమా అని, అన్ని వర్గాలకు నచ్చే కుటుంబ ప్రేమ కథా చిత్రం అని, ఎక్కడ రాజీ పడకుండా అందరికీ నచ్చేలా తీశామని తెలిపారు, నిర్మాతలు మాట్లాడుతూ...దర్శకుడు చెప్పిన కథ చాలా బాగుందనిర సినిమా చాలా బాగా వచ్చిందని, నవంబర్ ఏడో తేదీన రిలీజ్ అవుతున్న సినిమాను ప్రజలందరూ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో హరికథ సినిమా నటులు కిరణ్ ,రంజిత్, సజ్జన్, అఖిల్ రామ్, లావణ్య, కీర్తి, భాస్కర్ , కృష్ణ, ఇతర సాంకేతిక నిపుణులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా 5వ సారి ఎన్నిక ఏకగ్రీవం



విజయవాడ రూరల్, వాయిస్ టుడే, సెప్టెంబర్ 14: ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ ముఖ్యులతో సమావేశం ఆదివారం సాయంత్రం నాలుగున్నర గంటలకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్ లో గల రాష్ట్ర కమిటీ కార్యాలయంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మొదటిగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక గురించి చర్చ జరిగింది జరిగిన చర్చల్లో మైనార్టీ వర్గాల కోసం కష్టపడి పనిచేస్తున్న షేక్ నాగుల్ మీరా గారిని కమిటీ ప్రతినిధులు అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగింది అనంతరం కమిటీ ప్రతినిధులు శాలువా పులా దండా తో ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా 5వ సారి ఎన్నికైన షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న కమిటీ ప్రతినిధులందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేసేదానికి మీ అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు జనవరిలో ఘనంగా నిర్వహించనున్న 8వ వార్షికోత్సవం తేదీన నిర్ణయించడం జరుగుతుంది అని తెలిపారు అలాగే కమిటీ ప్రతినిధులు అందరూ తమ తమ నియోజకవర్గాలలో డివిజన్లో మండలాలలో సేవా భావం కలిగిన మైనార్టీ సోదరులు సోదరీమణులు పెద్దలు అందరి దృష్టికి మన కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను తీసుకువెళ్లి వారిని మన కమిటీలో జాయిన్ చేసే విధంగా కమిటీ సభ్యత్వాన్ని పెంచే దిశగా ప్రతినిధులందరూ బాధ్యత తీసుకోవాలన్నారు అలాగే రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులను వార్షికోత్సవానికి ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు ప్రతి నియోజకవర్గాలలో కూడా కమిటీని పెంచుకుంటూ వెళ్లాలని యువతలో మహిళలలో కమిటీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని అన్నారు ముస్లిం మైనార్టీ పేద జంటలకు వివాహం చేసుకునే దానికి ప్రభుత్వం లక్ష రూపాయలు తోఫా అందచేయాలని అలాగే రంజాన్ మాసంలో రంజాన్ తోఫా అందచేయాలని అలాగే సంవత్సరం నుంచి సంవత్సరం నుంచి ఆపివేసిన ఇమామ్ మౌజన్ లకు నిధులు వెంటనే విడుదల చేయాలని ఎన్డీఏ ప్రభుత్వానికి ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా విజ్ఞప్తి చేశారు ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం నుంచి పథకాలు ఏవైతే హామీ ఇచ్చారో అవి కూడా అమలు చేసేంతవరకు నిరంతరం ప్రజాప్రతినిదుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే ఉంటామని అన్నారు రానున్న రోజుల్లో ఈ కమిటీని చారిటబుల్ ట్రస్టుగా మార్చి కులమతాలకు అతీతంగా సేవ కార్యక్రమాలు పెంచే దిశగా కమిటీ ప్రతినిధులు అందరినీ కలుపుకొని అడుగులు ముందుకు వేస్తామని అన్నారు ఈ సమావేశంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా సాజిద్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాలేషా, రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ , నగర అధ్యక్షులు సిలర్ బేగ్, అవనిగడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్ , గన్నవరం నియోజకవర్గ కమిటీ సభ్యులు సత్తార్ , నగర మహిళా ప్రధాన కార్యదర్శి గుల్ నాజ్ బేగం, సెంట్రల్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు షేక్ రజియా, డివిజన్ల అధ్యక్షులు అతావుల్లా, రఫీ, ఇస్మాయిల్ , మీరావలి, హఫీజ్ యూసఫ్, అబ్దుల్లా(బాజీ) , మస్తాన్ వలీ, రుహుల్ల తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరలేదని సొసైటీ చైర్మన్ల తొలగింపు

### కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించే దమ్ములేదు

### చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీలో చేరలేదన్న నెపంతో సొసైటీ చైర్మన్లను తొలగించడం దుర్మార్గపు చర్య అని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని పలువురు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లతో ధర్మారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెల 14వ తేదీన ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గ పదవి కాలం పొడిగించిన రోజు నుండే ఇతర పార్టీలకు చెందిన చైర్మన్లను కాంగ్రెస్ పార్టీలో చేరాలని అధికార పార్టీ నాయకులు, అధికారులు ఒత్తిడి తెచ్చిన పార్టీ మారని చైర్మన్లను పొంతనలేని సాకులతో తొలగించడం ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఎన్నికల ప్రచారంలో 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులు ఎవ్వరు చెల్లించద్దని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రుణాలు మాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రైతులు రుణాలు చెల్లించకుండా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పుడు అదే సొసైటీ పాలకర్గంలో 2లక్షల లోపు అప్పు ఉన్న సభ్యులను రుణాలు బాకీ ఉన్నారని తొలగించడం విడ్డురంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎంత మంది రైతులకు రుణాలు మంజూరు చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. దమ్మంటే ఇప్పుడున్న పాలకవర్గాలను రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలని ధర్మారెడ్డి సవాలు విసిరారు. అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం అధికారులు పాలవర్గాలను బెదిరింపులకు పాల్పడడం సబబు కాదన్నారు. ఎన్నికల్లో గెలిచే సత్తాలేకనే పార్టీ మారాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతోనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఎన్నికలు నిర్వహించే దమ్ములేదని ఎద్దేవాచేశారు. వ్యవసాయానికి సరిపడా యూరియా అందివ్వలేని చేతకాని ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తాకడం ఖాయమని చల్లా ధర్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కే.ఆర్

### డాక్టర్లు విధుల్లో లేకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం

### విషజ్వరాల కారణంగా ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి..

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: వర్ధన్నపేట టౌన్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (CHC)ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్లు, నర్సులు మరియు సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించగా విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు లేకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా ఆరోగ్యశాఖ అధికారులకు ఫోన్ చేసి విధులపట్ల అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటనతో ఆసుపత్రి సిబ్బందిలో కలవరం మొదలైంది. ఈ సందర్భంగా ఆసుపత్రిని మొత్తం కలియ తిరిగి రోగులకు స్వయంగా పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలకు విష జ్వరాలకు గురైతున్న సందర్భంగా ఆస్పత్రి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం డాక్టర్లను ఆసుపత్రికి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. లేకుంటే ఏమి ఏమి మౌలిక సదుపాయాలు లిఖితపూర్వకంగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జంగా

### పిల్లల చదువుల భాధ్యతలు తీసుకున్న జంగా

కాజీపేట, వాయిస్ టుడే: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మడికొండ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఆకుల అనిల్ కుటుంబాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర సీడ్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా అనిల్ కుటుంబాన్ని ఓదార్చిన జంగా రాఘవరెడ్డి మృతుడు ఆకుల అనిల్ ఇద్దరి ఆడపిల్లల చదువుల పూర్తి బాధ్యతలను తీసుకుంటున్నట్టు తెలిపారు. పిల్లల చదువుల పట్ల ఎవరు బెంగ పడాల్సిన అవసరం లేదని, అనిల్ కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని రాఘవ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం అనిల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనిల్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, వస్కుల శ్రీనివాస్, కాసర్ల నగేష్, సత్యవరం మధుకర్, తదితరులు ఉన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 15 సెప్టెంబరు 2025

## ఉత్తమ ఉపాధ్యాయురాలకి ఘన సన్మానం



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని పదోవ వార్డు చెందిన వినాయక కమిటీ వారు ఆదివారం రోజున హుజూర్ నగర్ పట్టణంలో వనభోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ మండలం అమరవరం జడ్పి హెచ్ ఎస్ లో స్కూల్ అసిస్టెంట్ ( హిందీ) ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న హుజూర్నగర్ పట్టణానికి చెందిన బోళ్ళ కవిత కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు గా అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కమిటీ తరఫున ఆమెను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీసభ్యులు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల హడుప్సా బెస్ట్ టీచర్స్ అవార్డు గ్రహీతలు




భీమదేవరపల్లి, సెప్టెంబర్,14( వాయిస్ టుడే ప్రతినిధి ): హనుమకొండ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా హడుప్సా పాఠశాలల ఉపాధ్యాయులకు ఉత్తమ టీచర్ అవార్డు ఇవ్వనైనది. ఈ సందర్భంగా మండలంలోని ఎస్ ఆర్ కె పాఠశాల నుండి సంధ్యారాణి, వంగర బాలాజీ స్కూల్ నుండి కొండబత్తిని రాజేశం, ముల్కనూర్ న్యూ మాడల్ స్కూల్ నుండి పి. సంధ్యారాణి, కొత్త కొండ సిలోయం స్కూల్ నుండి మౌనిక "బెస్ట్ టీచర్ అవార్డు" లు హడుప్సా అధ్యక్షులు తక్కల్లపల్లి బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి, కోశాధికారి శంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మండల హడుప్సా సభ్యులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, దస్తరి ఉమామహేశ్వర్, పెగడపల్లి రమేష్, బేరే యాదగిరి, కొండబత్తిని మల్లేశం, గంప సురేష్ "ఉత్తమ టీచర్స్ అవార్డు" గ్రహితులను అభినందించారు.



## బుద్ధవనం సందర్శించిన డిప్యూటీ అకౌంటెంట్ జనరల్

నాగార్జునసాగర్, (వాయిస్ టుడే ప్రతినిధి)సెప్టెంబర్ 14: అంతర్జాతీయ పర్యాట కేంద్రమైన నాగార్జునసాగర్ లోని బుద్ధ వనాన్ని ఆదివారము నాడు తెలంగాణ రాష్ట్ర సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ సంజయ్ కామినేని సందర్శించారు. అంతకుముందు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామును, ఎత్తిపోతల జలపాతాన్ని సందర్శించారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరితవనం, ధ్యానవనం, స్తూప వనాలను సందర్శించి మహాస్థూపం అంతర్భాగంలోని సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే వీడియోని వీక్షించారు. అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర వీరిని బుద్ధ వనం కండువాలతో సత్కరించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను, చారిత్రక వివరాలను తెలియజేశారు. వీరితోపాటు సీనియర్ ఆడిట్ ఆఫీసర్ బ్రిజేష్ కుమార్, నాగార్జునసాగర్ డ్యాం డివిజన్ కార్యాలయ సూపరెడ్డెంట్ దుర్గాప్రసాద్, ఎస్ పి ఎఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## కన్న తల్లిపై కన్నేసిన కసాయి కొడుకు కోపంతో కుమారుని చంపిన తండ్రి



మహబూబ్ నగర్ జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి) సెప్టెంబర్ 14 : జడ్చర్లలో ఒక దారుణ ఘటనలో వెలుగులోకి వచ్చింది తన తల్లిని లైంగికంగా వేధించాడని కోపంతో తండ్రి కొడుకుని కొట్టి హత్య చేశాడు. ఈ ఘటన జడ్చర్ల పోలీస్ పరిధిలో ట్రైనింగ్ సెంటర్ సమీపంలో నివాసముంటున్న పాలమూరు శ్రీధర్ కుటుంబంలో ఈ విషాదకర సంఘటన జరిగింది. వివరాల ప్రకారం, శ్రీధర్ తన తల్లిని తరచూ లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని రాత్రి తల్లి నిద్రిస్తున్న సమయంలో కొడుకు పాలమూరు శ్రీధర్ మద్యం తాగి తల్లిపై అత్యాచారానికి ప్రయత్నించగా తండ్రి నాగయ్య కొడుకు చేస్తున్న పనికి వహించుకోలేక తలపై బలంగా కట్టెతో కొట్టి హత్య చేశాడు. సమాచారాన్ని అందుకున్న జడ్చర్ల పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు నాగయ్య అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జడ్చర్ల సీఐ కమలాకర్ తెలిపారు.

# రాజ్యాంగం మాకు ఇచ్చిన హక్కు

### మాపై దుష్ప్రచారం చేస్తే సహించం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 14: రాజకీయ కుట్ర లో కోయ సోదరులు ఆగం కావద్దు గిరిజన చట్టాలను పకడబందీగా అమలుకై కలిసి యుద్ధం చేద్దాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం గిరిజనలలో ఉన్న అనేక తెగలో లంబాడి తెగను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కోయ తెగ వర్గం చేస్తున్న దుష్ప్రచారాన్ని సమాజానికి తెలియజేసేందుకు లంబాడి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించాము. లక్ష్మీదేవి పల్లి మార్కెట్ యార్డ్ నుండి సూపర్ బజార్. బస్టాండ్ ఏరియా మీదుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు మహా ర్యాలీని నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మాకు కల్పించిన హక్కుతోనే మేము ఎస్టీలుగా రాజ్యాంగబద్ధంగా గుర్తించామని అది సక్రమమే కానీ అక్రమం కాదని కోయ సోదరులు అర్థం చేసుకోవాలని వారు చేస్తున్న ఆరోపణలో నిజం లేదని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఈ కేసును కొట్టేయడం జరిగిందని కోయ సోదరులు గమనించాలని కోరుతున్నాము. రాజకీయ లబ్ధి కోసం ఎవరో కుట్ర చేస్తే అన్నదమ్ములుగా కలిసి ఉన్న మనం వారి మాటలను నమ్మి ఆగం కావద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలను మనమందరం గౌరవించాలని చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి దిశా నిర్దేశం చేసుకోవాలని పేర్కొన్నారు. లంబాడీల మనోభావాలను దెబ్బతీసే విధంగా తరచుగా మాపై దుష్ప్రచారం చేస్తే లంబాడి సమాజం సహించబోదని హెచ్చరించారు. రాష్ట్ర. కేంద్ర ప్రభుత్వం నుండి గిరిజనులకు రావాల్సిన వాటా కోసం అన్నదమ్ములై కలిసి గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసేందుకు యుద్ధం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం గిరిజనుల కోసం కేటాయించబడుతున్న నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసం ఉపయోగపడేలాగా కార్యచరణ చేపట్టి నిధులను సాధించుకోవాలని కోరారు.




### కొత్తగూడెం లంబాడీల ఆత్మ గౌరవ మహా ర్యాలీ కాంగ్రెస్ ద్వంద వైఖరి విడాలి

లంబాడీలు అక్రమంగా వచ్చార సక్రమంగా వచ్చార అనేది ప్రభుత్వ ప్రకటన చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

రాజ్యాంగ బద్ధంగా లంబాడీలు గిరిజన జాబితాలో చేర్చారు అనే విషయం తెలిసి కూడా మమ్మలను అవమానించడం దారుణం మా ఆత్మగౌరం కొరకు ఎంత వరకు అయినా వెళ్తాం అని హెచ్చరించారు. రాహుల్ గాంధీ నమ్మే రాజ్యాంగం ఇక్కడఅమలు అవుతుందా లేదా అనీ ప్రభుత్వం స్పందించకుంటే ఆత్మగౌరవ పోరాటాలు నిరవహిస్తూనే ఉంటామని హెచ్చరిస్తున్నామని ఎస్టీ జాబితా నుండి తొలగించాలని వేసిన కేస్ మీద కాంగ్రెస్ ద్వంద వైఖరిని ఖండిస్తున్నాం.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వైపు ఆదివాసీలతో సమావేశాలు ఇంకొక వైపు లంబాడీ ప్రజా ప్రతినిధిలతో సమావేశాలు నిర్వహించటం సమస్య పరిష్కారం చేయకపోగా ఎవ్వరికీ చెప్పాల్సింది వారికి చెప్పి ఆదివాసులు లంబాడీ లు రోడ్లు ఎక్కి కొట్టుకునేల చర్యలున్నాయని ఆరోపించారు,

ఇంకా మా సామాజిక వర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పరోక్షంగా భయపెట్టడం కాదు సీఎంకు చిత్తశుద్ధి ఉంటే వారి పార్టీ లో ఉన్న భద్రాచలం ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు ని సోయం బాపూరావు ని పిలిచి కేసును ఉపసంహరించు కునేలా చేసే అవకాశం ఉండగా ఎందుకు కావాలని ఈ సమస్యను పెద్దదిగా చేస్తున్నారని ప్రశ్నించారు తెల్లం వెంకట్రావ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికు ప్రధాన అనుచరుడు తానే వెనుక ఉండి ప్రోత్షిస్తున్నాడనే మా సమాజం భావిస్తుంది కాంగ్రెస్ పార్టీ వైఖరి చెప్పండి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్ ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్,సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యకులు భూక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ హుస్సేన్ నాయక్ ,జాక్ నాయకులుమాజీ చైర్మన్ వీరు నాయక్ ,ఏజెన్సీ పరిరక్షణ కమిటీ లాల్సింగ్ నాయక్, రమేష్ రాథోడ్ టీజీ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్. టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఈరు నాయక్, భాస్కర్ నాయక్ ,బాబూలాల్ నాయక్ ,బాలకృష్ణ నాయక్ ,రాములు నాయక్ చందర్ నాయక్ ,లాలూ. బానోత్ రాములు నాయక్ లైవ్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జాదవ్.జంకి లాల్ నాయక్, గుగులోత్ మోహన్ నాయక్. కాన్షిరాం, సురేష్ నాయక్, మాలోత్ విజయ్, లౌడియా వెంకటేశ్వర్లు శ్రీను .కేశవ్ నాయక్, జయరాం,గుగులోత్ భద్రు నాయక్, కుశ నాయక్. దేవిలాల్, రవి బానోత్. చందర్ నాయక్. భూక్యా మంగీలాల్ నాయక్ తదితరులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ డ్యాం 26 గేట్ల ద్వారా నీటి విడుదల

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 14 వాయిస్ టుడే ప్రతినిధి : అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో ఆదివారము పర్యాటకుల కోలాహలం నెలకొంది నాగార్జునసాగర్ డ్యాంకు ఎగువ నుండి భారీ వరద ప్రవాహం వస్తున్న నేపథ్యంలో ఆదివారం కూడా నాగార్జునసాగర్ డ్యాం 26 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు పర్యాటకులు తరలివచ్చారు పర్యాటక ప్రదేశాలైన బుద్ధవనం, నాగార్జునకొండ మ్యూజియం, లాంచి స్టేషన్, ఎత్తిపోతల జలపాతం, అనుపు, నాగార్జునసాగర్ ప్రధాన డాం వద్ద పర్యాటకుల కోలాహలం నెలకొంది.




## కళాశాలల బంద్‌కు ఎస్ఎఫ్ఐ పూర్తి మద్దతు

**తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలి**

**ఫీజులను ఏత్తివేసేందుకు ప్రభుత్వం కుట్రలు మానుకోవాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి మంద నాగకృష్ణ బయ్య అభిమన్యు**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 14: రాష్ట్రంలో పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని ప్రైవేటు కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు చేపట్టిన బంద్ కు భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పూర్తి మద్దతు తెలియజేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి మంద నాగకృష్ణ బయ్య అభిమన్యు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందే ఫీజులను విడుదల చేస్తామనిచెప్పారు, మరింత పారదర్శకంగా అందిస్తామని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు ఊసేఏత్తడం లేదు. పైగా ఈ పథకాని ఏత్తివేసే కుట్రలకు తెరలేపున్నారు.విద్యార్థులు తమ సర్టిఫికేట్స్ కోసం కోర్టులకు వెళ్తున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని, యాజమాన్యాలు ఫీజులు రాలేదని సర్టిఫికేట్స్ నిలుపుదల చేస్తున్న ప్రభుత్వం చోద్యం చూస్తోంది.గత 15 నెలలుగా విద్యార్థులు నిరంతరం రోడ్లపైకి వచ్చి నిరసనలు చేస్తున్న స్పందించడం లేదు, ప్రజాప్రభుత్వం పేరుతో ప్రజలతో ఉంటామంటునే కనీసం స్పందించకపోవడం దుర్మార్గపు చర్య. తెలంగాణ చరిత్రలోనే మొదటిసారి యాజమాన్యాలు బంద్ చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చిరవ చేయాలి. తక్షణమే బకాయిలు ఉన్న ఫీజులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు మద్దతుగా ఆందోళనలు కార్యక్రమాలలో ఎస్ఎఫ్ఐ పాల్గొంటున్నదని తెలిపారు.

## సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోండి

**సదుపాయాలు పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



కరీంనగర్,సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): పద్మనగర్ లో ఇటీవల ప్రారంభించిన సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. ఆయన మాట్లాడుతూ అన్ని వసతులతో విశాలంగా ఉన్న మార్కెట్ ను ప్రజలు సందర్శించి అన్ని రకాల వెజ్ నాన్ వెజ్ కొనుగోలుకు ఉపయోగించుకోవాలని తెలిపారు. రోడ్లపై కొనుగోలు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు వాహనాల పార్కింగ్ తదితర ఇబ్బందులు తలెత్తుతాయని, సమీకృత మార్కెట్ లో అమ్మేవాళ్లకు మరియు కొనుగోలు చేసే వారికి పార్కింగ్ తో పాటు విశాలమైన ఫ్లాట్ ఫామ్స్ మరియు మరుగు దొడ్లు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కూరగాయల వ్యాపారులు,నాన్ వెజ్ వ్యాపారులు రోడ్డు మీద కాకుండా సమీకృత మార్కెట్లో అమ్మాలని నరేందర్ రెడ్డి సూచించారు.

## కళాశాలల బంద్‌కు బిఎస్ఎఫ్ మద్దతు ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలి

**బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుజక్కనపల్లి గణేష్**



కరీంనగర్, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): రాష్ట్రంలో కళాశాలలకు బకాయిపడ్డ ఫీజు రీఎంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్స్టిట్యూషన్స్ 16వ తారీఖున తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్నటువంటి 8000 కోట్ల రూపాయలు,ఇప్పటికే టోకెన్ జనరేట్ చేసినటువంటి 1200 కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం మాత్రమే ప్రైవేటు విద్యాసంస్థల నిరసనకు మద్దతు తెలుపుతున్నామని, విద్యార్థులకు నష్టం చేసే చర్యలకు ప్రభుత్వంగాని,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు గానీ పూనుకుంటే ప్రతిఘటన చర్యలకు దిగుతామన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# పవర్ లూమ్ కార్మికులకు వర్కర్స్ టు ఓనర్ పథకం అమలు చేయాలి

**త్రిఫ్ట్ ఫండ్ పథకంలో అక్రమాలకు తావు లేకుండా నిజమైన కార్మికులకు వర్తింప చేయాలి**

**పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్**



కరీంనగర్,సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): స్థానిక కోతిరాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా 11వ మహాసభలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ముసం రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని పవర్ లోన్ కార్మికులందరికీ వర్కర్స్ టూ ఓనర్ పథకం అమలు చేయాలని, పైరవీలకు తావు లేకుండా త్రిఫ్ట్ ఫండ్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని,సంక్షేమ పథకాల అమల్లో మొండిచేయి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పవర్లూమ్ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని,పెన్షన్ పథకం అమలు చేయాలని,వర్కర్స్ నుండి ఓనర్ గా అర్హత పొందేందుకు రుణ సౌకర్యం కల్పించాలని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పునూటి శ్రీనివాస్ మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులకు త్రిఫ్ట ఫండ్ అమలు చేయాలని,వర్కర్స్ టు ఓనర్ పథకం వర్తింప చేయాలని జిల్లా జౌళి శాఖ కార్యాలయం ముందు అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో పవర్లూమ్ కార్మిక సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ మహాసభల్లో కార్యచరణ రూపొందిస్తున్నామని అన్నారు.

గత మూడు సంవత్సరాల ఉద్యమ చరిత్రను సమీక్షించుకొని భవిష్యత్ ఉద్యమ కర్తవ్యాలు రూపొందిస్తామని అన్నారు.అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మారం పల్లి నాగభూషణం, జిల్లాఉపాధ్యక్షులుగా గుడి కందుల సత్యం, హాలోఅలా శ్రీశైలం,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పునూటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలుగా ఎలిగేటి కృష్ణాహరి, సామల శంకర్, జిల్లా కోశాధికారిగా దూడం గంగాధర్,జిల్లా కమిటీ సభ్యులుగా వడ్నాల వెంకటేశం,దూస నరసింగం, చిట్యాల సత్యనారాయణ, గుండేటి మల్లేశం,శ్రీనివాస్ మరియు 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ తెలిపారు.

## 'మేడారం మాస్టర్ ప్లానుపై అసత్య ప్రచారం'

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**





తాడ్వాయి: మేడారం సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణం విస్తరణ కోసం ఇప్పటివరకు ఎలాంటి డిజైన్‌ను రూపొందించలేదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రతిపక్షాలు కావాలనే జాతరపై విషం చిమ్ముతున్నాయని ఆరోపించారు. వనదేవతల గద్దెల ప్రాంగణం మాస్టర్ ప్లానుపై కొందరు నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇది సరికాదన్నారు. మరో నాలుగున్నర నెలల్లో మహాజాతర జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులతో పాటు నూతన రహదారుల నిర్మాణ ప్రదేశాలను ఆదివారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మేడారం పోలీసు కమాండ్ కంట్రోల్ రూంలో ఎస్పీ శబరీష్, డీఎస్పీ రవీందర్‌తో కలిసి విలేకరులతో సీతక్క మాట్లాడారు. గద్దెల విస్తరణ నేపథ్యంలో నూతన ప్రాంగణ నిర్మాణం కోసం ఇటీవల దేవాదాయ, గిరిజన సంక్షేమ శాఖలు రూపొందించిన డిజైన్‌ను తిరస్కరించామన్నారు. కొత్త మాస్టర్ ప్లాను రూపకల్పనకు జాతర పూజారులు, ఆదివాసీ తెగ పెద్దల సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నామని చెప్పారు. ఆదివాసీల ఇలవేల్పులు, గొట్లు, గోత్రాలు, ఆచార, వ్యవహారాలు ఉట్టిపడేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. పూర్వకాలం నుంచి జాతర నిర్వహిస్తున్న పూజారుల ఆమోదం పొందిన తర్వాతనే గద్దెల విస్తరణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అమ్మవార్ల భక్తుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతర అభివృద్ధి కోసం నిధులు కేటాయించడానికి ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదని సీతక్క పేర్కొన్నారు.

## కూకటి వేళ్లతో కూలిన శివాల మర్రి



ఐనవోలు: చారిత్రక శైవక్షేత్రం ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయ ఆవరణలో రెండు శతాబ్దాల నాటి శివాల మర్రివృక్షం ఆదివారం సాయంత్రం కూకటి వేళ్లతో కూలింది. ఆలయానికి వచ్చే భక్తులు ముందుగా ఈ మర్రి వృక్షం వద్ద పూజలు చేసేవారు. పలువురికి ఈ వృక్షం వద్దకు వచ్చేవరకు పూనకం వస్తుండడంతో దీన్ని శివాల మర్రిగా పిలుస్తారు. దీన్ని ఓ చెట్టుగా కాకుండా భక్తులు ఆధ్యాత్మికత, ఆలయ ప్రతిష్ఠకు చిహ్నంగా భావిస్తారు. అలాంటి వృక్షం కూలిపోవడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని దేవస్థాన అధికారులు, పాలకవర్గం స్పందించి ఆధునిక సాంకేతికతను వినియోగించి ఈ మర్రి చెట్టును తిరిగి నిలబెట్టాలని కోరుతున్నారు.

## మంత్రి కాన్వాయ్‌లోని వాహనానికి ప్రమాదం



కుకునూరుపల్లి(కొండపాక గ్రామీణం): కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కాన్వాయ్‌లోని ఒక కారు ప్రమాదానికి గురైంది. ఆదివారం కుకునూరుపల్లి శివారులో రాజీవ్ రహదారిపై మలుపు ఉండటంతో అదుపుతప్పి విభాగినిని కారు ఢీకొంది. అందులోని మంత్రి సహాయకుడు మంజునాథ్, ఫొటోగ్రాఫర్, సహాయకుడు, గన్‌మెన్ సాంబశివరావు సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషయమై కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాసును అడగగా ఎవరూ ఫిర్యాదు చేయలేదని తెలిపారు. మరో వాహనాన్ని పోలీసులు ఏర్పాటు చేయడంతో వారు మంత్రితో పాటుగా యథావిధిగా వెళ్లిపోయారు.

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎమ్మెల్యే కోవ లక్ష్మి**



వాంకిడి: నీటి మడుగులో పడి మృత్యువాత పడ్డ బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం దాబా గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్నారుల మృతదేహాలను చూసి కన్నీటి పర్యంతమయ్యారు. హృదయ విదారక ఘటన చోటు చేసుకోవడం బాధాకరమని, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. అంతకుముందు ఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌తో మాట్లాడి తక్షణ సాయం అందేలా చూస్తానని హామీనిచ్చారు. ఆమె వెంట జడ్పీటీసీ మాజీ సభ్యుడు అజయ్‌కుమార్, మాజీ సర్పంచులు అయ్యూబ్, సోయం భీంరావు, సహకార సంఘం ఛైర్మన్ పెంటు, తదితరులున్నారు.

బాధిత కుటుంబాలను డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు పరామర్శించారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ, నాయకులు అనిల్, గణేశ్, దుర్గం జీవన్, మెంగాజీ, దాదాజీ, సునిల్, తదితరులున్నారు. మృతి చెందిన మోహర్లె నిర్మల, చిన్నారులు గణేశ్, శశికళ, మహేశ్వరిలకు ఆదివారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.




# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమముకు ఉపాధ్యాయులు ఆర్ వెంకటయ్య,తిరుపతి రావు, హన్మాంతారావు, పర్శరాములు, రామరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి విద్యార్థులను పలుకరిస్తూ 38వసంతాల అనంతరం తమను గుర్తిస్తూ ఈలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గర్వాంగా వుంది అన్నారు. ఈ కార్యక్రమములో అప్పటి పాఠశాల విద్యార్థులు పిల్లి మహేష్,పెద్ది రమేష్, వరగంఢీ రవి,బోనాల తిరుమల్, శ్రీనివాస్, ఆరిఫ్, రాజు, శంకర్, పర్శరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.తోటి విద్యార్థి గాజుల తిరుపతి,రామకృష్ణ పాడిన పాటలు అలరించాయి.



## డీసీసీ కార్యాలయం ముందు మహిళా నాయకుల ధర్నా

కరీంనగర్, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీలో మహిళలకు పదవులలో అన్యాయం జరుగుతుందని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మహిళలకు పదవుల కేటాయింపుల్లో ఆన్యాయం జరుగుతుందని, కావున అధినాయకత్వం తమకు న్యాయం చేయాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,కరీంనగర్ జిల్లా ఇన్చార్జి కవంపల్లి సత్యనారాయణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించారు.పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి,కరీంనగర్ జిల్లా టౌన్ అధ్యక్షురాలు రెడ్డి మరి కరీంనగర్లో బీసీలు మైనార్టీలు మాల మాదిగ కులాలకు పార్టీలో కీలక పదవులు లేవని,అన్యాయం జరుగుతున్నదని కావున కీలక పదవుల్లో బిసి,మైనారిటీ, ఎస్సీ,ఎస్టీ నాయకులను నియమించాలని కోరారు.

## వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

**చైర్మన్‌గా దయ్యాల కొమురయ్య**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 14: బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయకమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి మొట్ట మొదటి ఆలయ చైర్మన్ గా దయ్యాల కొమురయ్య ,ఆలయ వైస్ చైర్మెన్ గా ఏనుగుల ప్రశాంత్ కుమార్,సుంకపాక విక్రమ్ బాబు,ప్రధాన కార్యదర్శిగా గోట్ల భూమయ్య,గోనెపెల్లి శేఖర్ గౌడ్,బూర నరహరి,కోశాధికారిగా బొంతల సుధీర్,సంయుక్త కార్యదర్శిగా దోమకొండ కిరణ్, పైండ్ల చందు లను ఎన్నుకున్నారు.పలువురు నూతన కార్యవర్గనికి అభినందనలు తెలిపారు.

## తడగొండలో ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు మొక్కులు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 14: బోయినపల్లి మండలం తడగొండ అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పోచమ్మ తల్లి దుర్గమ్మ లకు మొక్కులు చెల్లించుకున్న యూనియన్ సభ్యులు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంట పండాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామం పై ఉండాలని కోరుకున్నారు. అనంతరం అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ వ్యవస్థకు పూర్వవైభవం

**నాలుగు జిల్లాల్లో జీపీఓల నియామకం**



మెదక్: ప్రభుత్వం గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ ఆవశ్యకతను గుర్తించింది. ఈ క్రమంలోనే ప్రతీ రెవెన్యూ క్లస్టర్‌కు గ్రామ పరిపాలన అధికారి(జీపీఓ)ని నియమించే ప్రక్రియను ఇటీవల పూర్తి చేసింది. మాన్యువల్ పహాణీలతో పాటు ఇతరత్రా భూములకు సంబంధించిన రికార్డులను రూపొందించేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. జీపీఓల నియామకం ద్వారా గ్రామ రెవెన్యూ వ్యవస్థకు పూర్వవైభవం వస్తుందని ఆశిస్తోంది.

**పహాణీలు, రికార్డుల రూపకల్పన**

ఎల్ఆర్‌యూపీ(ల్యాండ్ రికార్డ్స్ అప్‌డేట్ ప్రాజెక్టు) అనంతరం మాన్యువల్ పహాణీలతో పాటు ఇతర రెవెన్యూ రికార్డుల రూపకల్పన రద్దయింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం జీపీవోల వ్యవస్థను ప్రవేశపెట్టింది. దీంతో పాటు మాన్యువల్ పహాణీలతో పాటు ఇతరత్రా భూ సంబంధిత రెవెన్యూ రికార్డులను అప్‌డేట్ చేయడంతో పాటు రూపొందించాలని ఆదేశాలు జారీ చేసింది. వచ్చే నెలాఖరులోపు రికార్డులను సిద్ధం చేయాలని జీపీవోలను నిర్దేశించింది. దీంతో రాతపూర్వక రికార్డుల తయారీకి వారు సమాయత్తమవుతున్నారు. అలాగే నక్షాలు లేని గ్రామాలకు మ్యాపులు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ, అసైన్డ్ భూములతో పాటు చెరువు శిఖం, ఇనాం, గ్రామకంఠం భూములకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరిస్తున్నారు. ఫలితంగా పల్లె స్థాయిలోనే రెవెన్యూ సమస్యలకు పరిష్కారం లభించనుంది.